# వినియోగహక్కు

viniyogahakku
consumers news website
www.viniyogahakku.com



E-mail:
viniyogahakku@gmail.com
ఎడిటర్–డివి. లక్ష్మీనారాయణ
సెల్ - 9948774542



జూన్ 2018 గుంటూరు


## నిభంధనలకు విరుద్ధంగా అపార్టుమెంట్లకు
## విద్యుత్ సరఫరాపై విచారణ– ఒక పరిశీలన

వరుస క్రమం పాటించకుండా ,నిభంధనలకు విరుద్ధంగా అపార్టుమెంట్లకి ప్రత్యేక విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు లేకుండా పాత జనరల్ ట్రాన్స్‌ఫార్మర్‌లపై సుదీర్ఘ కాలం సరఫరా కొనసాగించటంపై ఏపి విద్యుత్ నియంత్రణా మండలి జోక్యంతో దక్షిణ పంపిణి సంస్థ సియండి శాఖాపరమైన విచారణకు ఆదేశించారు. కేంద్ర కార్యాలయంలోని యస్ఇ, (కమర్షియల్ ) ని విచారణాధికారిగా నియమించారు.ఆ మేరకు సదరు అధికారి మే 13 తేదీ గుంటూరులోని ఒక వినియోగదారుల సంఘ ప్రతినిధిని విచారించారు.ఏ సెక్షన్ ఆఫీసు పరిధిలో ఏ అపార్టుమెంటుకి ఎంత కాలం నుండి ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్ లేకుండా సుదీర్ఘ కాలం పాత ట్రాన్స్‌ఫార్మర్‌పై విద్యుత్ సరఫరా కొనసాగిస్తున్నారో తెలియజేయాల్సిందిగా కోరారు .అప్పుడు విచారణాధికారి అపార్టుమెంటులోని ప్లాటు యజమానులతో మాట్లాడి ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్ లేకుండా సుదీర్ఘ కాలం పాత ట్రాన్స్‌ఫార్మర్‌పై విద్యుత్ సరఫరా కొనసాగిస్తున్న విషయం నిర్ధారించుకుని వారితో స్టేట్‌మెంట్ తీసుకుంటానని తెలిపారు.అలా చేయకపోతే ఎలాంటి చర్యలు తీసుకోలేమని తెలిపారు.అయితే ఏ అపార్టుమెంటుకి ఎపుడు సర్వీసులు మంజూరు అయినాయో, ఎపుడు డబ్బు చెల్లించారో,ఎపుడు విద్యుత్ సరఫరా ఇచ్చారో, ఎపుడు ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్ బిగించారో అన్ని వివరాలు పంపిణి కార్యాలయంలో, డివిజన్ కార్యాలయంలో అందుబాటులో ఉంటాయి . ఆ రికార్డులు పరిశీలిస్తే ఎన్ని అపార్డుమెంట్లకి ఆఘమేఘాలపై త్వరితగతిన ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్‌లు బిగించారో ఎన్ని అపార్టుమెంట్లకి పాత ట్రాన్స్‌ఫార్మర్‌లపై ఎంత సుదీర్ఘ కాలంగా కొనసాగిస్తున్నారో స్పష్టంగా తెలుస్తుంది. కాని ఈ రాజ మార్గాన్ని వదిలివేసి విచారణాధికారి సంఘ ప్రతినిధిని సమాచారం అడుగుతున్నారు. రికార్డుల్లో లభించిన సమాచారం ఆధారంగా సుదీర్ఘ కాలం పాత ట్రాన్స్‌ఫార్మర్‌పై విద్యుత్ సరఫరా కొనసాగిస్తున్న విషయంలో నేరుగా అయా అపార్టుమెంట్లకు వెళ్ళి అక్కడ నివశించే వినియోగదారులతో మాట్లాడి అవశరమైతే వాళ్ళనుండి స్టేట్‌మెంట్ నమోదు చేసుకుని సంభంధిత


మిగతా 4వ పేజిలో


## జోరుగా మ్యారేజి బ్యూరోల వ్యాపారం
## మ్యారేజి బ్యూరోలను ఆశ్రయించేవారు వినియోగదారులే

నివాహ సంభంధాలు కుదుర్చుకునే నిమిత్తం మ్యారేజి బ్యూరోలను ఆశ్రయంచేవారు సైతం వినియోగదారులుగా పరిగణింప బడతారు. ఏదైనా సేవాలోపం జరిగితే వినియోగదారుల రక్షణ చట్టాన్ని ఆశ్రయించవచ్చు. ఈ సందర్భంగా ఒక విశ్లేషణ.లోగడ 40 సంవత్సరాల క్రితం సహజంగా బంధువులు లేక తెలిసినవారి ద్వారా వధూవరుల వివరాలు సేకరించి పెళ్ళి సంభంధాలు కుదుర్చుకునేవారు. ఎక్కడో ఒకరో ఇద్దరో వధూవరుల సమాచారం అందించే వృత్తిగాగల పెళ్ళిళ్ల పేరయ్యలు ఉండేవారు. అప్పట్లో చిన్న వయుసులో భార్య లేక భర్త కాలధర్మం చేసినా లేక విడిపోయినా పునర్వివాహం చేసుకునేవారు ..కాల క్రమంలో పరిస్థితులు అన్ని మారిపోయాయి. వివాహ భంధాలతోపాటు తోడు లేక సహజీవనం ఒప్పందాలు సైతం కుదిర్చే మ్యారేజి బ్యూరోలు (మధ్యవర్తులు) వీధికొకటి వెలుస్తున్నాయి. వెబ్‌సైట్, పత్రికలు, తదితర ప్రచార సాధనాల ద్వారా సంభంధాలు కుదిర్చే పనిలో క్షణం తీరికలేకుండా ఉంటున్నారు.తోడు , పెళ్ళి సంభంధాలు కుదిర్చే సేవలు (సర్వీసులు) ఎలాంటి అనుమతులు, పన్నులు లేని ఒక లాభసాటి వ్యాపారంగా మారింది.మ్యారేజి బ్యూరోలు కొన్ని కేవలం వధూవరుల సమాచారం అందించటం వరకే పరిమితంకాగా మరికొన్ని బ్యూరోలు మధ్యవర్తిత్వం చేసి రెండు ఇళ్ళవాళ్ళను ఒక ఇంటివాళ్ళుగా చేస్తున్నాయి.అంటే రెండు వేర్వేరు కుటుంబాలను ఒకటి చేస్తున్నాయి. మరొకరకంగా రెండు సొంత ఇళ్ళు ఉన్నవాళ్ళు బ్యూరోల ఫీజుల క్రింద రెండోఇంటిని అమ్ముకుని ఒకింటి వారవుతారు. ఏదిఏమైనా ఇద్దరు ఒంటరివాళ్ళు ఒకింటివాళ్ళవుతున్నారు. 1,రెండవ సంభంధాలతో పాటు తోడు లేక సహజీవనం అనేవి ఒంటరి,చీకటి


మిగతా 3వ పేజిలో

సంపాదకీయం

# చట్టాల గురించి చైతన్య సమావేశాలు అవసరమా?

మనకు వేలాది కేంద్ర, రాష్ట్ర చట్టాలు ఎన్నో అమలులో ఉన్నాయి.కొన్ని చట్టాలకు సంభంధించి ప్రత్యేకంగా దినోత్సవాలు ,వారోత్సవాలు జరుపుకుంటాము. అయా చట్టాలకు సంభంధించి చట్టాల గురించి అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు చైతన్య సమావేశాలు నిర్వహిస్తుంటారు. ఉదాహరణకు, వినియోగదారుల రక్షణ చట్టం, విద్యుత్ చట్టం, అవినీతి నిరోధక చట్టం, పర్యావరణ పరిరక్షణ చట్టం, వృద్ధుల పోషణ చట్టం ఇలా అనేక చట్టాలకి సంభంధించి అధికార, అనధికారులు ఘనంగా దినోత్సవాలు, వారోత్సవాలు నిర్వహించి ఆయా చట్టాలవట్ల అవగాహన కల్పించే నిమిత్తం ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి చైతన్య సమావేశాలు నిర్వహిస్తుంటారు. వాస్తవానికి 15 సంవత్సరాల క్రితం వరకు చట్టాలపట్ల చైతన్య సదస్సుల అవశరం ఉండేది.కాని ఇవుడు సాంకేతిక పరిజ్ఞానం చాలా అభివృద్ధి చెంది సామాన్యులకు సైతం అందుబాటులోకి వస్తున్న ప్రస్తుత తరుణంలో చైతన్న సమావేశాల ప్రాముఖ్యం తగ్గిపోతోంది. ఇంటర్ నెట్ద్వారా ఎంతో సమాచారం ,ఎన్నో అంశాల్లో సెర్చ్ ఇంజన్లద్వారా తెలుసుకోగలిగే వీలుకలిగింది.అయితే అందరికి ఇంటర్ నెట్ ద్వారా తెలుసుకునే అవకాశం లేకపోవచ్చు.అయినా గాని వివిధచట్టాలు,వాటిలోని నిభంధనలు గురించి తెలుసుకోవటమనేది వినియోగదారుల కంటే అయా చట్టాలను అమలు జరిపే చట్టబద్ధ సంస్థలు ,ప్రభుత్వ శాఖల అధికారులకే ఎక్కువ అవశరం ఉంది.అయా చట్టాలోని నిభంధనలు అందరికి ఖచ్చితంగా అమలు జరిగేలా పబ్లిక్ సర్వెంట్లతో సమావేశాలు నిర్వహించి వారిని చైతన్యవంతులను చేస్తే సామాన్య ప్రజానీకానికి సైతం ప్రత్యక్షప్రయోజనం ఉంటుంది. అలాకాకుండా చట్టాలు అమలు జరిపే పెద్దలు చట్టాలు పట్టించుకోకుండా ,నిభంధనలకు వక్రభాష్యం చెపుతూ, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పరిస్థితులు నెలకొన్న తరుణంలో వినియోగదారులు గాని, ఇతరులుగాని చట్టాల గురించి తెలుసుకుని ప్రయోజనం ఏమిటి.? చట్టాలకి విలువలేని చోట ,నిర్లక్ష్యానికి గురయ్యేచోట చట్టాల పట్ల చైతన్యం కల్పించటం అనేది అధికారుల అదొక కపట నాటకంగా, ఆత్మవంచనగా, లోకవంచనగా బాధితులు పరిగణిస్తారు కాని అదొక చిత్తశుద్ధితో నిర్వహించే కార్యక్రమంగా ఎవరూ భావించరు.ఏ చిన్నపని కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాల్లో, చట్టబద్ధ వ్యవస్థల్లో లంచాలు ,సిఫార్సులు లేనిదే జరగని పరిస్థితిలో ఏ పనికి ,ఎక్కడ,ఎవరి ద్వారా,ఎంత ఖర్చుచేస్తే పని అవుతుందో చైతన్య వంతులను చేస్తే అది చట్ట విరుద్ధమైనాగాని,కొంతవరకు ప్రయోజనం ఉంటుంది.లేకపోతే మోసగాళ్ళ బారినపడి మరింత నష్టపోతారు.చైతన్య సమావేశాల పేరుతో చట్టాలు నిభంధనలు గురించి కబుర్లు చెపుతూ కాలక్షేపంచేసే బదులు ,ఆయా చట్టాలు వాటి దినోత్సవాల రోజున సమస్యల పరిష్కార సమావేశాలు ఏర్పాటుచేసి న్యాయమైన చిన్నపాటి సమస్యలనైనా పరిష్కారానికి కృషిచేస్తే ప్రయోజనకరంగా ఉంటుంది. అలాకాకుండా చైతన్యం పేరుతో ప్రసంగాలకే పరిమితమైతే ' పగలు మాటలు పనిచేటు, రాత్రి మాటలు నిద్రచేటు ' అన్న చందంగా ఉంటుంది అయితే కొన్ని అంశాల్లో మాత్రం అవగాహన కల్పించటం తప్పనిసరి..

కాగా, అసలు చట్టాల అమలులో పబ్లిక్ సర్వెంట్లు ,ఇతర చట్టబద్ధ సంస్థల పెద్దలు ఎందుకు విఫలమవుతున్నారు.చిన్న స్థాయి చిరుద్యోగి నుండి ఉన్నత స్థాయిదాకా భాద్యత,జవాబుదారి లేకపోవటం, సంజాయిషీ చెప్పుకోవాల్సి వస్తుందని లేక చర్యలకి గురవుతామనే బెదురు ,బెంగ లేకపోవటం, లెక్కలేనితనం, చట్టాలను ఎలా బంతిలా ఆడుకోవచ్చో బాగా తెలిసిన నేర్పరితనం, అధికారం ,డబ్బు, మంది మార్బలంతో ఏ చట్టాన్నైనా పొగాకుతో చుట్టచుట్టి 'చుట్ట' తాగొచ్చనే భరోసా,మితిమీరిన రాజకీయ జోక్యం,నిధుల కొరత,ఖాళీ కుర్చీలు (వేకెన్సీలు) కారణంగా కనపడుతోంది. ఉన్నత స్థాయివరకు పలువురు వాళ్ళు ఆ హోదా పొందటానికి ,దాన్ని నిలుపుకోటానికి ఏదొక చట్టాన్నే ఆశ్రయిస్తారు.కాని కొందరు ఇతరులకు చట్టాలను అమలు జరిపే విషయంలో మాత్రం చట్టాలకు కృతిమంగా వికృత రూపం కల్పిస్తారు. దాంతో అనేక చట్టాలు గిట్టనివారిని వేధించటానికి, అస్మదీయులకు మేలుచేసి కాపాడటానికి మాత్రమే ఎక్కువగా ఉపయోగపడుతున్నాయి. చట్టాలను అమలు జరిపే పెద్దలు పలువురు తనకు తన కుటుంబానికి,తన బంధుమిత్ర పరివారానికి మాత్రమే చట్టాలపై పేటెంటు హక్కులు ఉన్నట్లు ప్రవర్తిస్తారు.యధేచ్ఛగా అధికార దుర్వినియోగానికి పాల్పడతారు.ఇతరుల విషయంలో మాత్రం చట్టాలకు ఎన్ని రకాలుగానో చిల్లులు పొడిచి నిర్వీర్యం చేస్తారు.చట్టాలను అమలు జరిపే భాద్యత కలిగిన పెద్దలు ఇంత విచ్చలవిడిగా చట్టాల ఉల్లంఘనకు పాల్పడటానికి దానితీస్తున్న పరిస్తితులు ఏమిటి.? ఓటర్ల దురాశ ,మంచిచెడుల విచక్షణ లేకపోవటం ఒక కారణంగా చెప్పవచ్చు, ప్రజల్లో ఎక్కువ శాతం ప్రశ్నించే తత్వంలేకపోవటం,అన్నిటికి సర్దుకుపోటానికి అలవాటుపడటం మరొక కారణంగా చెప్పవచ్చు. మౌన ప్రజ సంఖ్య ఎక్కువగా ఉండి ప్రశ్నించే వారి సంఖ్య తక్కువగా ఉన్నపుడు ఒకరిద్దరు ప్రశ్నించినాగాని ప్రయోజనం లేకపోగా ప్రతిఘటనలు ఎదురౌతాయి.అందువలన 'సర్దుకుపోదాం రండి' అనే నినాదానికి ఆకర్షితులై మౌనంగా ఉండిపోతారు. అలాంటి మూగవాళ్లను అందరిని ఒకచోట పోగేసి చైతన్య సమావేశాల పేరుతో చట్టాల గురించి ఎంతగా

మిగతా 4వ పేజిలో

# జోరుగా మ్యారేజి...

1వ పేజి తరువాయి

జీవితాలలో కొత్త వెలుగులుగా , విధానాలుగా బాగా ప్రాచుర్యంలోకి వచ్చాయి..తోడు నీడ ఎవరులేని ఒంటరినని చింతించేవారికి మీ కెందుకు ఆ చింత మేమున్నాం మీ చెంతని అభయమిచ్చి మ్యారేజి బ్యూరోలు తోడు కుదిర్చి ఒక రకంగా ఆదుకుంటున్నాయి అనేక మ్యారేజి బూరోలు సేవాభావంతో మెరుగైన సేవలు అందిస్తున్నాయి..లోగడ ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. అందువలన తాను ఒంటరి అనే భావన ఎవరికి ఉండేదికాదు.తోడు కోసం వెతుకులాట అవసరం వచ్చేదికాదు.కాని మారిన పరిస్థితులలో వృత్తి, ఉద్యోగరీత్యా తల్లి తండ్రులు సంతానం తలోకదారి వెతుక్కుంటున్నారు.ఫలితంగా భంధువులలో కుటుంబ సభ్యుల్లో సైతం ప్రేమ, ఆప్యాయతలు కనుమరుగవుతున్నాయి. దాంతో డబ్బు ప్రధాన పాత్ర పోషిస్తోంది. అందువలన తోడు.,సహజీవనం అనివార్యం అయింది..

కాగా ప్రస్తుతం పునర్వివాహానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వటం లేదు. 50 సం॥ల వయస్సు దాటినవారు సైతం తోడు, సహజీవనానికి సై అంటున్నారు. ఆస్తులుఉండి పునర్వివాహం చేసుకుంటే మొదటి భార్య లేక భర్త సంతానం ఆస్తిలో వాటా ఆశిస్తారని తద్వారా చట్టపరమైన ఇబ్బందులు ఎదురైతాయనే ఆలోచనతో తోడు సహజీవనానికి మొగ్గుచూపుతున్నారు. ఒక స్త్రీ, పురుషుడు వివాహం ద్వారా కలిసి జీవిస్తే మాత్రమే దానికి పవిత్రత చేకూరుతుందని భావించేవారు ఉన్నారు.అయితే ఎవరి ఆలోచనలు వారివి, ఎవరి ఇబ్బందులు,అవసరాలు వారివి.ఇతరుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాల్సిన అవశరంలేదు.కాగా ప్రస్తుతం సగటు మనిషి ఆయుషు 75 సం॥లుగా నిపుణులు చెపుతున్నారు.50 సం॥ల వయసులో భార్య, లేక భర్త మరణిస్తే మిగతా శేషజీవితం ఒంటరిగా గడపాలి .అందువలన 60 సం॥ల వారు సైతం పునర్వివాహానికి, సహజీవనానికి సిద్ధమైతున్నారు. అనలు తాను ఒంటరిననే భావన ఎందకు వస్తుంది? నేను నా ఆస్తి అనుకున్నపుడు సంతానంతో సహా బంధువులను ఇతరులుగా భావించి వారివద్ద తాను ఎందుకు జీవితం గడపాలనే ఆలోచన ఉన్నపుడే సహజంగా ఎవరైనా ఒంటరిగా భావిస్తారు.తన పిల్లలు లేక భంధువుల పంచన చేరితే ఆస్తికి ఎసరు పెట్టే అవకాశం లేకపోలేదు..అందువలన అందరిని దూరంగా ఉంచి తోడు సహజీవనం కోసం అన్వేశిస్తుంటారు. రక్తం పంచుకుని పుట్టిన సంతానాన్నే నమ్మనివారు బయటవారిని అనలు నమ్మరు.పునర్వివాహం చేసుకుంటే మొదటి భార్య లేక భర్త యొక్క సంతానంతో ఆస్తి విషయంలో వివాదాలు వచ్చే అవకాశాలు ఉంటాయని తోడు, సహజీవనం పేరుతో ఒప్పంద పత్రం రాసుకుని జంటగా జీవిస్తారు.సహజీవనం నేరంగా పరిగణించలేమని సుప్రీంకోర్టు స్పష్టంచేయటంతో చట్టబద్ధత లభించింది.

కాగా పలువురు వయసు మళ్ళిన పేద, మధ్య తరగతి భార్యా, భర్తలు సైతం సహజీవనం విధానం ద్వారా సంపన్నులతో ఒప్పందం కుదుర్చుకుని లేక పునర్వివాహం చేసుకుని సుఖజీవితాలు గడుపుతున్నారు. తద్వారా తమ జీవిత భాగస్వామిని కోల్పోయామనే బాధనుండి ఉపశమనం పొందుతున్నారు. అంతేకాక వృత్తి, ఉద్యోగ రీత్యా నెలల తరబడి కుటుంబాలకు దూరంగా ఉండేవారు పలువురు కాలపరిమితితో ఒప్పందం ఖరారు చేసుకుని సహజీవనం చేస్తున్నట్లు తెలుస్తోంది..తమ కుటుంబానికి ఆర్థికంగా ఇతరత్రా ఎలాంటి లోటు రానంతకాలం ఈ సహజీవనమనేది వివాదాస్పదం కాదు. అలాగే 45 సం॥ దాటినవారు కొందరు ఎదుటివారిలో డబ్బు, కులం,చదువుకి సైతం ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వకుండా సహజీవనం లేక పునర్వివాహానికి ముందుకు వస్తున్నారు. వాళ్లకు కావాల్సింది శేషజీవితం ప్రశాంతంగా గడిచిపోవటమే .ఆ ఉద్దేశ్యంతోనే మంచి జోడీ దొరికితే ధనసహాయం చేయటానికి సైతం సిద్ధపడుతున్నారు. సహజంగా చిన్న వయసులో జరిగే మొదటి వివాహం అయితే కులం, చదువు, ఉద్యోగం, అందచందాలు తదితర అనేక అంశాలు పరిగణలోకి తీసుకుంటారు. అదే 2వ వివాహం అయితే ముఖ్యంగా పెద్ద వయసులో పైఅంశాలన్ని పక్కనపెట్టి గుణగణాలకే ప్రాధాన్యం ఇస్తారు. పెద్ద వయసులో అనేక కారణాలతో కుటుంబ భాద్యతలు భారంగా ఉన్న భర్తలు సైతం కొందరు భార్యల అనుమతితో పరస్త్రీలతో తోడులేక సహజీవనానికి ఒప్పందాలు చేసుకుంటున్న సందర్భాలు సైతం లేకపోలేదు. ఎందుకంటే వీళ్లకు కావాల్సింది డబ్బు వాళ్లకు కావాల్సింది తోడు.

ఇక పునర్వివాహం, తోడు లేక సహజీవనం కుదిర్చే బూరోలుగాని, మధ్యవర్తులుగాని కేవలం సమాచారం ఇవ్వటమే కాకుండా మధ్యవర్తిత్వం చేసి జోడీకుదిర్చేవారు సైతం ఉన్నారు.అందుకు పార్టిల అవశరాలు, స్తోమతుని బట్టి ఛార్జిలు తీసుకుంటారు.పార్టిలు తమని సంప్రదించాగానే రిజిస్ట్రేషన్ ఫీజు,.ప్రకటనల ఖర్చు, స్పందనగా వచ్చిన ఫోన్ల సమాచారం తెలియజేయటానికి ఇలా అన్నిటికి బూరోవాళ్ళు ఫీజు తీసుకుంటారు. కొన్ని బ్యూరోల నిర్వాహకులు మహిళలకు రిజిస్ట్రేషన్ ఫీజు తీసుకోరు.ఉచితంగా రిజిస్టరు చేస్తారు.ఇతర ఛార్జిలు చెల్లించాల్సి ఉంటుంది. తోడు, వివాహం కొరకు ముఖ్యమైన సమాచారంతో పత్రికా ప్రకటనలు ఇస్తుంటారు.ఎవరిని సంప్రదించాలో సెల్ నంబరు ఇస్తారు. ఆ నంబరు సహజంగా మ్యారేజి బ్యూరోలది లేక మధ్య వర్తులది అయిఉంటుంది. .ప్రకటనలు చూసి ఫోన్‌ద్వారా వాకబు చేస్తే , వివరాలు అందజేయాలంటే మొదటిగా తమవద్ద పేరు రిజస్టర్ చేసుకోవాలని అందుకు ఫీజు చెల్లించాలని చెపుతారు , అందుకు అంగీకరించకపోతే సమాచారం అవతల పార్టికి తెలియజేయరు. దాంతో ప్రకటనలకు ప్రతిస్పందన లేదని భావించి బ్యూరోల, మధ్యవర్తుల నిర్వాకం తెలీక మరల వయసు తగ్గించో లేక ఆస్తి పెంచో పదేపదే ప్రకటనలు ఇచ్చి చేతిచమురు వదిలించుకుంటారు. అందుకే కొందరు నేరగా తమ ఫోన్ నంబరే ఇస్తున్నారు..మ్యారేజి బ్యూరోలు పాటిస్తున్న ఈ పద్ధతి ఖచ్చితంగా సక్రమమైన వ్యాపారం కాదు. లోపభూయిష్టమైన సేవలుగా (

మిగతా 4వ పేజిలో

## జోరుగా మ్యారేజి...

3వ పేజి తరువాయి

సర్వీసెన్) వరిగణింవబడతాయి. అందువలన వధూవరులు ఇలాంటి బ్యూరోలను ఆశ్రయించకుండా ఉంటేనే మంచిది. తమ మంచికోరే బంధుమిత్రుల ఫోన్ నంబర్లు ఇస్తే స్పందనగా వచ్చిన ఫోన్‌లు అన్ని వాకబుచేసి నిర్ణయం తీసుకోవచ్చు. కాగా మ్యారేజీ బ్యూరోల ద్వారా ఒక మోసగాడు ఇటీవల ఏకంగా నలుగురు వితంతువులను మోసగించి పెళ్ళిళ్ళు చేసుకుని,ఆస్తి, డబ్బు కాజేసి చివరికి జైలుపాలయ్యాడు. అలాగే మ్యారేజి బ్యూరో పేరుతో వరుడు కావాలని వత్రికా ప్రకటన చూసి ఒక అమాయకుడు ఫోన్ చేయగా మొదట తమ సంస్థలో పేరు నమోదు చేసుకోవాలని, 5 వేల రూ॥లు కడితే సంబంధం కుదరకపోతే 4 వేలు వాపస్ చేస్తామని నమ్మపలికారు. ఆన్‌లైన్ ద్వారా డబ్బు చెల్లించిన తదుపరి ఫోన్ తీయకుండా, వేరేఫోన్‌నుండిచేసే పొంతనలేని సమాధానాలు చెప్పటంతో బాధితుడు పోలీసుల శరణుజొచ్చారు. అలాగే తాజాగా ఇటీవల ఒక మ్యారేజి బ్యూరోపై చీటింగు ఆరోపణలు రావటంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ సరఫరాపై...

1వ పేజి తరువాయి

విచారణాధికారి ఆ దిశగా అసలు ప్రయత్నమే చేయకుండా వినియోగదారుల సంఘం ప్రతినిధి వరుస క్రమం లేకుండా ట్రాన్సఫార్మర్లు మంజూరు చేసిన విషయంలో కొన్ని వంపిణి కార్యాలయాల వివరాలు అందజేసినాగాని బాధిత వినియోగదారుల సమాచారం అందించలేదనే సాకుతో విచారణ చావచుట్టేశే పనిలో ఉన్నారు.కాగా విచారణాధికారికి సహాయకునిగా వచ్చిన మరోక అధికారి సైతం సంఘ ప్రతినిధిని ప్రశ్నించారు. ఆయన ఎంతసేపటికి అధికారుల తరపున వకాలత్ పుచ్చుకుని సంఘ ప్రతినిధి చెప్పే విషయాలన్నిటికి అధికారులకు అనుకూలంగా సర్టిఫికేట్ ఇచ్చేన్నున్నారు. వరుస క్రమం పాటించని విషయంలో ఆఫీసు రికార్డులు పరిశీలించటానికి వాస్తవాలు వెలుగులోకి తేవటానికి సైతం నిరాకరించారు. విచారణాధికారికి చట్టవరమైన అంశాలు వివరించనీయకుండా అడుగడుగునా అడ్డు తగిలారు. చివరికి డివిజన్ అధికారులు అపార్టుమెంట్లకి సంభంధించి సమాచార చట్టం క్రింద నిరాకరించిన సమాచారం ఇచ్చేలా చూస్తానని విచారణాధికారి హామీ ఇచ్చారు. అలాగే అపార్టుమెంట్లకు ప్రత్యేక ట్రాన్సఫార్మర్‌లు బిగించే విషయంలో తప్పనిసరిగా వరుస క్రమం పాటించేలా సర్క్యూలర్ జారీచేసేలా సిఫారసు చేస్తానని వివియోగదారుల సంఘ ప్రతినికి హామీ ఇచ్చారు.

## సంపూర్ణ సమాచారం అందజేస్తాం. గుంటూరు డిఇ,హరిబాబు

అపార్టుమెంట్లకి సంభంధించి వాస్తవాలు వెలుగులోకి తెచ్చే నిమిత్తం వినియోగదారుల సంఘం ప్రతినిధి ఒకరు సమాచారం కోరుతూ సమాచార హక్కు చట్టం క్రింద గుంటూరు ఒకటవ డివిజన్ కార్యాలయ ప్రజాసమాచార అధికారి వారికి దరఖాస్తు చేసారు. అయితే గడచిన రెండు సంవత్సరాలలో డివిజన్ మొత్తంలో వంపిణి కార్యాలయంవారిగా అపార్టుమెంట్ల పేర్లు,డబ్బు చెల్లింపుల వివరాలు తదితర అన్ని వివరాలు ఇచ్చి వాటికి విద్యుత్ సరఫరా ఎపుడు ఇచ్చారు?ప్రత్యేక ట్రాన్సఫార్మర్ ఎపుడు బిగించారు. ఈ రెండు అంశాల్లో సమాచారం గోప్యంగా ఉంచారు. ఈ సమాచారం ఇస్తే ప్రత్యేక ట్రాన్సఫార్మర్‌లు వరుస క్రమంలో ఇస్తున్నది లేనిది తెలుస్తుంది. సంవత్సరం నుండి 2 సంవత్సరాలుగా ప్రత్యేక ట్రాన్సఫార్మర్‌లు లేకుండా కొనసాగిస్తున్న విషయం తెలుస్తుంది. ఇంకా అనేక అంశాల్లో సమాచారం పిఐఓ నిరాకరించారు. కప్పదాటు సమాధానంతో సరిపుచ్చారు. దానిపై వినియోగదారు డిఇ కి మొదటి అప్పీలు దాఖలు చేసారు.అది పెండింగులో ఉంది.ఈ సందర్భంగా దరఖాస్తుదారు డివిజనల్ ఇంజినీరు హరిబాబుని సంప్రదించగా క్షేత్ర స్థాయి అధికారుల నుండి సమాచారం సేకరిస్తున్నామని అందిన వెంటనే సంపూర్ణ సమాచారం అందజేస్తామని తెలిపారు..అధికారిక సమాచారం ప్రకారం గుంటూరులోని డి-7లో గడిచిన 2 సంవత్సరాల కాలంలో అత్యధికంగా 170 అపార్టుమెంట్లకి విద్యుత్ సౌకర్యం కల్పించారు.తదుపరి డి-4 పరిధిలో 82 కాగా లైన్సు పరిధిలో 45 ఉన్నాయి.అత్యల్పంగా డి-3 పరిధిలో కేవలం 3 అపార్టుమెంట్లే నిర్మాణం అయినాయి.

## చట్టాల గురించి...

2వ పేజి తరువాయి

నూరిపోసినాగాని ప్రయోజనం ఉండదు. కాగా చట్టాలకు సంభంధించి ఆయా ప్రభుత్వ శాఖలు ,సంస్థలు ,ఇతర చట్టబద్ధ వ్యవస్థలు తరచుగా సమావేశాలు ఏర్పాటుచేసి. మొదటిగా సమస్యలపై చర్చించి చట్టవరమైన సలహాలు ఇవ్వటం,తదుపరి అవకాశం ఉంటే అప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషిచేస్తే అందరికి ప్రయోజనకరంగా ఉంటుంది. ఉదాహరణకు విద్యుత్ శాఖలో నెలకి ఒకరోజు అదాలత్ పేరుతో వినియోగదారుల సమావేశాలు ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కారం చేస్తున్నారు. అయితే భాద్యతలేని అధికారులు ఉన్నచోట అవిసైతం మొక్కుబడి తంతుగానే కొనసాగుతున్నాయి. ప్రతి సోమవారం అధికారులు గ్రీవెన్స్ డే పేరుతో అర్జిలు స్వీకరిస్తున్నారు. అవి కొంతవరకు పరిష్కారం అవుతున్నాయి. అలా కాకుండా ప్రతి ప్రభుత్వ శాఖ, సంస్థ ప్రత్యేకంగా కనీసం నెలకు ఒక పర్యాయం వినియోగదారుల లేక సాధారణ ప్రజల సమావేశాలు ఏర్పాటు చేసి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషిచేస్తే ప్రయోజనం ఉంటుంది. అలా సమావేశాలలో అందిన అర్జిలకు సంభంధించి సమస్య పరిష్కరిస్తే సరి లేకపోతే చట్టపరమైన వివరణతో అర్జిదారుకి సమాధానం ఇచ్చేపరిస్థితి ఉండాలి.